క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ముషంపల్లి రోడ్డు ధాత్రినగర్ వెంచర్‌లో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాములు, గౌరవాధ్యక్షుడిగా సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీగా గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా బైరు వెంకన్న, తుమ్మనకోటి వెంకట్, జగదీశ్, కోశాధికారిగా మల్లేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భిక్షంరెడ్డి, రాంబాబు, సతీష్, సైదులు, మధు, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న కిరణ్‌కుమార్

కనగల్: మండలంలోని రేగట్టె ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నల్లగొండ నీలగిరి డిగ్రీ కళాశాల డైరెక్టర్ శ్రీ కడార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష ప్యాడ్లు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి నర్సిరెడ్డి, ఎర్రోళ్ల సురేష్, ఎస్కే సయ్యద్, కారింగు శంకర్, గుంటికాడ కృష్ణయ్య, అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు చేయూత



నగదు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్: పట్టణంలోని మూసీ రోడ్డులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న పావురాల చంద్రమ్మ క్యాన్సర్‌తో బాధపడుతోంది. చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఆమెకు సోమవారం స్థానిక లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్, నర్సింహ, శ్రీధర్, శ్రీను, శ్రీకాంత్, నరేందర్, వినోద్, ప్రవీణ్, ఆసీఫ్, ప్రసాద్, సైదులు, సంతోష్, సతీష్, అనిల్, కృష్ణ, సత్యనారాయణ, తారక్, నాగచారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

'రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోదీ'

చండూరు(గట్టుప్పుల్) : రాముడి పేరుతో రాజకీయం చేస్తూ భారతదేశ ఐక్యతను సమానత్వాన్ని ప్రధాని మోదీ దెబ్బతీస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా జనవరి 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పెద్దగాని నరసింహ, కర్నాటి తుకారం, యాదయ్య, దుబ్బాక శంకర్, వల్లూరి శ్రీశైలం, బుచ్చిరెడ్డి, ఎండీ షరీఫ్, జి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు యత్నం !

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో సర్వే నం.371, 372లలో కొంత భూమిని పేదల ఇంటి స్థలాల కోసం దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కేటాయించింది. వారికి పట్టాలు కూడా ఇచ్చారు. కానీ వారు ఇంటి నిర్మాణం చేపట్టలేదు. అయితే సోమవారం ఆ భూమిలో గతంలో ఇళ్ల పట్టాలు పొందినవారితోపాటు ఇతరులు కూడా శుభ్రం చేసి ఆక్రమించే ప్రయత్రం చేశారు. దీంతో అనర్హులు ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మీని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలో గల కమలాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేటి నుంచి 29వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు, కారంపూడి రాకేశ్‌చార్యులు తెలిపారు. 23వ తేదీన హనుమంతుసేవ, అంకురార్పణ, 24న ధ్వజారోహణ, (గరుడ ముద్ద) 25న కల్యాణ మహోత్సవం, 26న అశ్వ వాహనసేవ, 27న దివ్య విమాన రథోత్సవం, 28న దోపోత్సవం, 29న శ్రీ పుష్పయాగము, ఏకాంతసేవ, శ్రీ స్వామివారు గ్రామంలోకి వేంచేయడం, రాత్రి శృంగార డోలోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని డ్వాబ్ సంస్థపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు సోమవారం ఒక ప్రకటనలో పోలీసులకు విజ్ఞప్తి చేశారు. డ్వాబ్ సంస్థపై ఏబీవీపీ కార్యకర్తలు దాడి ఆస్తి నష్టపరచడం సరైంది కాదని, వారిపై చర్యలు తీసుకుని నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. తమ సంస్థకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిని కోరినట్లు పేర్కొన్నారు.

ఊరూరా మార్మోగిన రామ నామ స్మరణ

రామగిరి(నల్లగొండ): అయోధ్య శ్రీ రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆలయాల పరిసర ప్రాంతాలు పారాయణం, హనుమాన్ చాలీసా, రామనామ జపంతో మారుమోగాయి. భక్తులు ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు.

గోదా రంగనాథ స్వామి కల్యాణం

రామగిరి(నల్లగొండ): అయోధ్య రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నల్లగొండలోని గంధంవారిగూడెం రోడ్డులో గల సామీరీ పంచానన దివ్య పీఠంలో సోమవారం గోదా రంగనాథ స్వామి కల్యాణం నిర్వహించారు. అర్చకులు ఆర్కే, భగవాన్ వేద మంత్రాలతో కల్యాణ మహోత్సవం నిర్వహించారు.

నల్లగొండ టూటౌన్ : అయోధ్యలో శ్రీరామమందిరం నిర్మాణంతో 500 ఏళ్ల హిందూ భక్తుల కల సాకారమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నరసింహారెడ్డి అన్నారు. అయోధ్య శ్రీరామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం పానగల్‌లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నూకల నరసింహారెడ్డి ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయగా భక్తులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి మాట్లాడారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, మునికుమార్, శ్రీకాంత్, మహేష్, యాదగిరి, నర్సింహ, రమేష్, రామస్వామి, వెంకన్న, సుజాత, లక్ష్మి, గీత, కవిత, రజిని, రూప తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

నకిరేకల్: అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నకిరేకల్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్ తదితరులు ఉన్నారు.

ఏవీఎం విద్యార్థుల వినూత్న ప్రదర్శన

అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నకిరేకల్‌లోని ఏవీఎం విద్యా సంస్థల విద్యార్థులు సోమవారం వినూత్న ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 900 మంది విద్యార్థులు జై శ్రీరాం ఆకృతితో రెండు గంటల పాటు ప్రదర్శనలు నిర్వహించి అబ్బురపరిచారు. విద్యాసంస్థల అధినేత, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, పీఆర్‌ఓ చందన్‌రెడ్డి, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాల ఆలయాల్లో సోమవారం భక్తులు పూజలు నిర్వహించారు. నకిరేకల్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయం, శ్రీఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, బాబాసాహెబ్‌గూడెం శివాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందుపట్ల, ఓగోడు, నోముల, చందంపల్లి, పాలెంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

హనుమాన్ ఆలయంలో పూజలు

కనగల్: అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా కనగల్ మండల పరిధిలోని దోరెపల్లి హనుమాన్ ఆలయంలో రామ లక్ష్మణసీతాదేవి విగ్రహాలకు సోమవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన అనంతరం మండలంలోని ఈదులూరు, పామనగుండ్ల, మునుకుంట్ల, చెర్వుఅన్నారం, కట్టంగూర్‌తోపాటు పలు గ్రామాల్లో గల ఆలయాల్లో సీతారాముల విగ్రహాలకు పూజారులు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. కట్టంగూర్‌లో రాముడి శోభాయాత్ర నిర్వహించి మహిళలు కోలాటం వేశారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నార్కట్‌పల్లి: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని ప్రధాన వీధుల్లో స్వామి వారి ఊరేగింపు, బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఉదయం ఇంటి ఎదుట ముగ్గులు వేసి సాయంత్రం దీపాలు వెలిగించారు. మటన్, చికెన్ షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రతి గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

చిట్యాల: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా చిట్యాల శివాలయంలో శ్రీసీతారామలక్ష్మణ విగ్రహాలకు ఆలయ చైర్మన్ రంగా వెంకన్న, అర్చకుడు వాసుదేవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కనకదుర్గ ఆలయంలో జాయ్‌పుల్ ఫుడ్ కోర్టులోని మిలిటరీ రాజన్న హోటల్ ఆధ్వర్యంలో శీలా సత్యనారాయణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలిమినేడులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంశల అనిల్‌కుమార్ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. తాళ్ళవెల్లెంల బొడ్రాయి వద్ద, రామాలయం వద్ద ధ్వజ స్తంభం ఎదుట ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేరడలోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయం, పెద్దకాపర్తిలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, గుండ్రాంపల్లిలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చండూరులో..

చండూరు : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గట్టుప్పల్, చండూరు మండలాల్లోని పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. చండూరు మండల కేంద్రంలోని రామాలయం, గట్టుప్పల్‌లోని పిల్లిగుండ్ల రామాలయంలో రాముడికి ప్రత్యేక పూజలు చేశారు.

మునుగోడులో..

మునుగోడు: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మునుగోడు మండల వ్యాప్తంగా వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మునుగోడులోని శివ రామక్షేత్రాలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

కరసేవకులకు సన్మానం

మర్రిగూడ: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నాటి కరసేవకులైన ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, కేశవులు, యాదయ్యలకు మర్రిగూడ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఆలయ పూజారి లోక వెంకటశర్మ, కొలుకులపల్లి యాదయ్య, పందుల రాములుగౌడ్, మిర్యాల రఘు రాములు, పిట్టల శ్రీనివాస్, పగడాల రఘు, పెద్దులు, నగేష్, రఘు, శ్రీరాములు, వెంకటయ్య, శ్రీను, మహేష్, అంజి, మురళి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాల వద్ద అన్నదానం

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ, మర్రిగూడతోపాటు పలు గ్రామాల్లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని రామాలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో శ్రీసీతారామ చంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామ వీధుల్లో ఊరేగించారు. శాలిగౌరారం జీపీ పరిధి పావురాలగూడెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



నల్లగొండ : శ్రీరామ్‌నగర్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న భక్తులు



నల్లగొండ : శ్రీలక్ష్మీనగర్ కాలనీలో సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



నల్లగొండలోని రామగిరి రామాలయంలో పారాయణం చదువుతున్న భక్తులు



శాలిగౌరారం : భైరవునిబండలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



చండూరు : గట్టుప్పల్ పిల్లిగుండ్ల రామాలయంలో..



నకిరేకల్: పూజలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మర్రిగూడ: కరసేవకులను సన్మానిస్తున్న గ్రామస్తులు



మునుగోడు: రామాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



నకిరేకల్: చందుపట్లలో పూజలో పాల్గొన్న భక్తులు



నకిరేకల్ : ఏవీఎం విద్యార్థుల వినూత్న ప్రదర్శన



నల్లగొండ : సీత, శ్రీరాముడు, ఆంజనేయుడి వేషధారణలో చిన్నారులు



కట్టంగూర్ : శ్రీరాముడి శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు



కనగల్: ఆలయం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు



నార్కట్‌పల్లి: ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు



చిట్యాల: వెలిమినేడులోని రామాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు, విద్యార్థులు



నల్లగొండ టూటౌన్ : పూజలో పాల్గొన్న నూకల నరసింహారెడ్డి

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి



మంత్రికి సమస్యను వివరిస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని, జీఓ 59 ద్వారా చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి నల్లగొండ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి జర్నలిస్టులకు సత్వర న్యాయం చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆరు నెలల్లోగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్, ఫహీముద్దీన్, మాధురి యాదగిరి, సుధాకర్, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, పరుషరాములు, రాధిక, గంజి మురళీధర్, నర్సింహ, రవీందర్, రామస్వామి, రవి, శ్యాం, దేవయ్య, వెంకన్న ప్రసాదు, రవికుమార్ పాల్గొన్నారు.

చెకుముకి పోటీలు



నోముల పాఠశాలలో చెకుముకి పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నకిరేకల్: చెకు ముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం నోముల జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం పాఠశాల స్థాయిలో చెకుముకి రాత పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ తమ వేదిక ఆధ్వర్యంలో సాంకేతిక, సమకాలీన, సామాజిక అంశాలను, సైన్స్, గణితం అంశాలను జోడించి 8, 9, 10వ తరగతి విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఆ పాఠశాల జట్టుగా ఈ నెల 27న మండల స్థాయిలో రాత పరీక్ష ఉంటుందని వివరించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయి పరీక్ష ఉంటుందని తెలిపారు.

పంప్ హౌజ్ పరిశీలన



మోటార్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ చైర్మన్

నల్లగొండ టూటౌన్: రానున్న వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌ అధికారులకు సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి పానగల్లులోని మున్సిపాలిటీ పంప్ హౌజ్‌ను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మోటార్లు ఇతర పరికరాలు మరమ్మతులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని, వేసవికి ముందే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఏఈ దిలీప్‌కుమార్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వంగాల అనిల్‌రెడ్డి తదితరులున్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కేతేపల్లి: మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మందికి మంజూరై కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కేతేపల్లిలో సోమవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎస్.మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచులు కోట వెంకటేశ్వరరావు, ఎడ్ల పార్వతమ్మ, సీబీ ప్రసాద్, గుర్రం శశికళ, కర్ర ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బొజ్జ సుందర్, ఎడ్ల సంధ్య పాల్గొన్నారు.

కోలాట బృందానికి దప్పులు అందజేత

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం దప్పులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరకు సైదులు, జనార్దన్, బొడ్డు శ్రీను, చెరకు యాదయ్య, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, చెరకు శంకర్, కురుపాటి యాదయ్య, వాణి, మణెమ్మ, రాధిక, అండాలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 106 మంది లబ్ధిదారులు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మ, ఎంపీడీఓ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి: చెక్కు అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

శాంతి కల్యాణంలో ఎమ్మెల్యే..

నార్కట్‌పల్లి మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామ సమీపాన గల శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం నూతనంగా శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, గోదా రంగనాయక శాంతి కల్యాణాన్ని కారంపూడి నర్సింహాచార్యులు, రాకేశ్ చార్యులు, కృష్ణమాచార్యులు అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అల్గుబెల్లి రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, బొక్క భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, బండ సాగర్‌రెడ్డి, వివేక్ రెడ్డి, పాటి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కట్టంగూర్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, సర్పంచ్‌లు చెనగోని సతీష్, ఎస్ వెంకన్న, పలుస సైదులు, తహసీల్దార్ డి స్వప్న, ఎంపీడీఓ సునిత, ఎంపీఓ ఫర్వేజ్, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, పెద్ది సుక్కయ్య, ఎం శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ పోటీలు



బహుమతులు అందజేస్తున్న నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

నకిరేకల్: పట్టణంలోని ఇండర్ స్టేడియంలో నాగార్జున సాగర్ దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య స్మారకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి షటిల్ డబుల్స్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మిర్యాలగూడ జట్లు, తృతీయ స్థానంలో నకిరేకల్, నాలుగో స్థానంలో కోదాడ జట్లు నిలిచాయి. గెలుపొందినవారికి నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బహుమతులు, షీల్డ్‌లు అందజేశారు. ఇండోర్ స్టేడియం అధ్యక్షుడు కొండ యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ దశరథ, అవుట్ డోర్ స్టేడియం అధ్యక్షుడు రాచకొండ శ్రీధర్, క్రీడల నిర్వాహకులు బొజ్జ సుందర్, నాగులంచ వెంకటేశ్వరరావు, నోముల గోవిందరాజులు, యాట మధుసూదన్ రెడ్డి, గాదగోని కొండయ్య, మర్రూర్ సర్పంచ్ వలిశెట్టి స్వప్న శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

మర్రిగూడ: మానవ శరీరంలో గుండె తరువాత అంతటి ప్రాధాన్యత కలిగిన కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకేపల్లి తండాలో కిడ్నీ రోగుల గుర్తింపు కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికి పైగా రక్త నమూనాలు సేకరించారు. వారు తీసుకునే ఆహారం , తాగునీటి శాంపిల్స్‌ను సేకరించారు. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జీవించవచ్చని సూచించారు. కార్యక్రమంలో హౌస్సేన్, ప్రీతి, హిమబిందు లోకేష్, వైద్యులు దీపక్, విజయ్‌ప్రసాద్, విజయమ్మ, ఏఎస్ఎంలు బాసిద్, సునీత, కలమ్మ, స్వప్న, అజయ్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.